# స్కూల్ అసిస్టెంట్ -బయాలజీ మాదిరి ప్రశ్న పత్రం

(1 నుంచి 40 వరకు అన్ని విభాగాల వారికీ కామన్ ప్రశ్నలు ఉంటాయి)

41. బోట్రియోకోకస్ బ్రానై అనేది?
1) శైవలం 2) శిలీంధ్రం 3) ప్రోటోజోవన్ 4) బ్యాక్టీరియా

42. ద్వితీయ జీవక్రియోత్పన్నం?
1) కొవ్వు 2) పిండి 3) జిగురు 4) ఏదీ కాదు

43. హెచ్ఐవీ వైరస్ తరచుగా ఆకారాలు మార్చడానికి కారణం?
1) ప్రోటియేస్ 2) రివర్స్ ట్రాన్స్క్రిప్టేస్ 3) ఇంటిగ్రేస్ 4) ఏదీ కాదు

44. జ్వాలా కణాలు విసర్జక అవయవాలుగా ఉన్న జీవి?
1) బొద్దింక 2) ప్లనేరియా 3) వానపాము 4) చేప

45. షోరియా రోబస్టా అనే శాస్త్రీయ నామం ఉన్న కలపనిచ్చే మొక్క?
1) టేకు 2) రోజ్‌వుడ్ 3) తుమ్మ 4) సాలు

46. రాజు తరగతిలో అందరికంటే ఎక్కువ తెలివి తేటలు కలిగి ఉన్నాడు. దీనికి కారణమైన భాగం?
1) మస్తిష్కం 2) అనుమస్తిష్కం 3) మజ్జాముఖం 4) మధ్యస్థ నాడీ కణం

47. పోలియో వ్యాధిగ్రస్తునిలో నాశనమయ్యే నాడీ కణాలు?
1) జ్ఞాన నాడులు 2) చాలక నాడులు
3) జ్ఞాన, చాలక నాడులు 4) మధ్యస్థ నాడులు

48. వన్యమృగ సంరక్షణార్థం ఇచ్చే బహుమతి?
1) పులిరాజా 2) వైల్డ్‌కింగ్ 3) పాల్‌గెట్టి 4) బహుగుణ

49. అతి ప్రాథమిక బహుకణ జీవులు ఉన్న రాజ్యం?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ప్రోటోజోవా

50. కండర కణజాలం గురించి చేసే అధ్యయనం?
1) హిస్టాలజీ 2) బయాలజీ 3) న్యూరాలజీ 4) మయాలజీ

51. ఎముకలు, కండరాలు వేటితో బంధించి ఉంటాయి?

1) స్నాయు బంధనం 2) సంధి బంధనం 3) తంతువులు 4) ఏదీ కాదు

52. జెనెటిక్స్ పదాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

1) గెర్హార్డ్ 2) బేట్‌సన్ 3) మెండల్ 4) మోర్గాన్

53. కణ అణు జీవశాస్త్ర అధ్యయనానికి పునాది వేసిన శాస్త్రవేత్త?

1) రోనాల్డ్ రాస్ 2) విలియం హార్వే 3) వాట్సన్, క్రిక్ 4) లీవెన్ హుక్

54. మీ ప్రాంత ప్రజలు అంతుపట్టని విషజ్వరాలతో బాధపడుతున్నారు. వ్యాధి నిర్ధారణకు వారి రక్త నమూనాలను ఏ సంస్థకు పంపుతారు?

1) CCMB 2) NIV 3) ICMR 4) NIN

55. సరైన వర్గీకరణ క్రమం?

1) జాతి–ప్రజాతి–కుటుంబం–క్రమం– తరగతి–వర్గం–రాజ్యం

2) జాతి–ప్రజాతి–క్రమం–కుటుంబం– తరగతి–వర్గం–రాజ్యం

3) ప్రజాతి–జాతి–కుటుంబం–క్రమం– తరగతి–రాజ్యం

4) జాతి–ప్రజాతి, కుటుంబం, క్రమం, వర్గం, తరగతి–రాజ్యం

56. వీటిలో ద్వివార్షిక మొక్క?

1) క్యారట్ 2) బీట్‌రూట్ 3) ముల్లంగి 4) పైవన్నీ

57. వైరస్‌లతో సంబంధం లేనివారు?

1) ఇవనోవ్‌స్కీ 2) బాడెన్ 3) స్టాన్లీ 4) లీవెన్ హుక్

58. ఎయిడ్స్ గురించి తెల్పడానికి వాడే రిబ్బన్ రంగు?

1) నీలం 2) ఎరుపు 3) గులాబి 4) తెలుపు

59. ఓ వ్యక్తి విడువని దగ్గుతో పాటు జీవ పదార్థ పోగును ఉమ్మేతున్నాడు. అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?

1) క్షయ 2) కోరింత దగ్గు 3) తట్టు 4) గవదబిళ్లలు

60. ఈస్ట్‌లపై పనిచేసే వైరస్‌లు?

1) ఈస్టోఫేజ్‌లు 2) బ్యాక్టీరియాఫేజ్‌లు 3) జైమోఫేజ్‌లు 4) మైకోఫేజ్‌లు

61. ప్రోటీన్ తొడుగు లేకుండా కేంద్రకామ్లం మాత్రమే ఉన్న వ్యాధి కారకాలు?

1) ప్రెయాన్‌లు 2) వైరాయిడ్‌లు 3) పెప్లోస్‌లు 4) కాప్సోమియర్‌లు

62. పొగాకు క్యూరింగ్‌కు తోడ్పడే బ్యాక్టీరియా?
1) బాసిల్లస్ మెగాథెరిమ్ 2) మైక్రో కోకస్
3) బాసిల్లస్ థురింజిమెన్సిస్ 4) మిథనోకోకస్

63. ఏక కణ ప్రోటీన్ల ఉత్పత్తికి తోడ్పడే బ్యాక్టీరియాలు?
1) విబ్రియో కలరా 2) ఈకోలై 3) బ్రెవి బ్యాక్టీరియం 4)ఆగ్రో బ్యాక్టీరియం

64. వరిలో బ్లయట్ తెగులు సోకే కాలం?
1) జూన్–అక్టోబర్ 2) జూలై–సెప్టెంబర్ 3) జూన్–సెప్టెంబర్ 4) జూలై–అక్టోబర్

65. వీటిలో కోళ్లకు వచ్చే బ్యాక్టీరియా వ్యాధి?
1) కొరైజా 2) కొక్కెర 3) మశూచి 4) పైవన్నీ

66. తొలిసారిగా గుడ్లు పెట్టే చిన్న కోడిపెట్టను ఏమని పిలుస్తారు?
1) పెల్లెట్ 2) పుల్లెట్ 3) మిల్లెట్ 4) డుబ్బింగ్

67. కీళ్లవాతం నయం చేయడానికి దేని విషం వాడతారు?
1) పాము 2) తేలు 3) తేనెటీగల 4) పైవన్నీ

68. 100 శాతం జన్యు పరంగా స్వచ్ఛమైన విత్తనం?
1) మూల 2) ఫౌండేషన్ 3) ధ్రువీకరించిన 4) బ్రీడర్

69. ఆముదం, కసావా, బొప్పాయి, గులార్ ఆకులను ఆహారంగా తీసుకొనే పట్టు పురుగులు?
1) ఆంథీరియా పాంపియా 2) అట్టాకస్ సింథియా
3) థియోఫిలా రెలిజియోసా 4) బాంబెక్స్ మోరి

70. జీవశాస్త్రీయ పద్ధతిలో చేపకుంటల నుంచి కలుపు మొక్కల నివారణకు వాడే చేప?
1) వాలుగ అట్టు 2) హిల్సాహిల్సా
3) సైప్రినస్ కార్పియో 4) సెర్రినస్ మృగేలి

71. మన దేశంలో ప్రముఖ సర్పాల పార్కు ఎక్కడ ఉంది?
1) కొచ్చిన్ 2) గోవా 3) గిండి 4) దండి

72. ట్యూనా చేపల వేటకు వాడే వల?
1) లాంగ్‌లైన్ 2) డీప్ 3) గంచా 4) స్టేక్

73. ఒక పిల్లవాడిలో శ్వాస నిమిషానికి 26 సార్లు. ఐతే అతని వయసు ఎంత ఉండొచ్చు?
1) ఏడాది 2) ఐదేళ్లు 3) 25 ఏళ్లు 4) 12 ఏళ్లు

74. ఎవరి బోధనల వల్ల జీవశాస్త్రం అంధ యుగం తర్వాత పునరుజ్జీవనం పోసుకుంది?
1) విలియం హార్వే, గేలన్
2) అరిస్టాటిల్, గేలన్
3) లీవెన్‌హుక్, వెశాలియస్
4) విలియం హార్వే, వెశాలియస్

75. లక్నో విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర ఆచార్యులుగా పని చేసినవారు?
1) పంచానన్ మహేశ్వరి
2) బీర్బల్ సహాని
3) ఎం.ఎస్. స్వామినాథన్
4) సర్.టి.ఎస్. వెంకట్రామన్

76. ప్లాస్మాత్వచం లోపించిన జీవి?
1) అమీబా
2) ఈస్ట్
3) మందార
4) ఏదీ కాదు

77. వీటిలో 5 కార్బన్‌లు ఉన్న చక్కెర?
1) మాల్టోజ్
2) గ్లూకోజ్
3) రైబోజ్
4) ఫ్రక్టోజ్

78. డీఎన్ఏ ప్రతికృతి జరిగే దశ?
1) $G_1$
2) S
3) $G_2$
4) మధ్యస్థ

79. ఒక శారీరక కణం విభజన చెంది 1024 కణాలుగా ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు అవసరం?
1) 10
2) 8
3) 512
4) 256

80. మొక్క పరాగకోశంలో 10 సూక్ష్మ సిద్ధబీజ మాతృ కణాలున్నాయి. ఐతే వాటి నుంచి ఏర్పడే పురుష సంయోగబీజ కణాల సంఖ్య?
1) 20
2) 40
3) 80
4) 160

81. పెద్దవారిలో ఎముకల పెరుగుదల ఆగిపోవడానికి కారణం?
1) ఆస్టియోసైట్స్ లేకపోవడం
2) ఎపిఫైసియల్ పులకం నశించిపోవడం
3) సంతులిత ఆహారం తీసుకోకపోవడం
4) పైవన్నీ

82. ఏ కణజాలాన్ని గ్రిజిల్ అని పిలుస్తారు?
1) అడిపోస్
2) అస్థి
3) మృదులాస్థి
4) ఏరియోలార్

83. అరేఖిత కండరాలు ఏ భాగాల్లో ఉన్నాయి?
1) పేగులు, హృదయం
2) జీర్ణాశయం, చర్మం
3) రక్తనాళాలు, నాలుక
4) రక్తనాళాలు, పేగులు

84. పార్శ్వ విభాజ్య కణజాలం ఉన్న మొక్క?
1) మాంజిఫెరా
2) అజాడిరిక్టా
3) జియామేస్
4) పైవన్నీ

85. వాయూపూరిత మృదు కణజాలం ఉండి భూమిపై పెరిగే మొక్క?

1) హైడ్రిల్లా 2) వేలిస్‌నేరియా 3) ప్యూసా పారడైసియాక 4) కొలకేసియా

86. వీటిలో అవశ్యక అమైనో ఆమ్లాలు?

1) గ్లైసిన్, లైసిన్ 2) గ్లుటామిన్, వేలిన్ 3) వేలిన్, ల్యూసిన్ 4) ఐసోల్యూసిన్, సిస్టన్

87. పిల్లల్లో మెరాస్‌మెస్ ఏ పోషకాల లోపం వల్ల వస్తుంది?

1) కార్బోహైడ్రేట్స్ 2) ప్రోటీన్స్ 3) కొవ్వులు 4) పైవన్నీ

88. 'A' విటమిన్ లోపం నుంచి పిల్లలను కాపాడటానికి ప్రతి 6 నెలలకోసారి ఎన్ని మైక్రో గ్రాముల విటమిన్ ఇవ్వాలి?

1) 60,000 2) 20,000 3) 2000 4) 6000

89. అతిగా వేడి చేయడం వల్ల నశించిపోయే విటమిన్?

1) 'సి' 2) థయామిన్ 3) నియాసిన్ 4) ఫోలికామ్లం

90. చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంటే ఏ పండు తినాలి?

1) జామ 2) ఆపిల్ 3) పనస 4) అరటి

91. సముద్ర కలుపు మొక్కల్లో లభ్యమయ్యే ఖనిజ మూలకం?

1) Na 2) K 3) I 4) Fe

92. ఏకస్థితిక మొక్కల పెంపకానికి వాడే భాగం?

1) పరాగ రేణువు 2) అండం 3) ఫలం 4) పత్రం

93. ఆక్సాలో ఎసిటిక్ ఆమ్లంలోని కార్బన్‌ల సంఖ్య?

1) 2 2) 3 3) 4 4) 6

94. అప్పుడే గుడ్ల నుంచి బయటకు వచ్చిన చిన్న చేప పిల్లలను ఏమంటారు?

1) లార్వా 2) తోక కప్ప లాంటి చేప 3) మిల్ట్ 4) స్పాన్

95. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ఏమంటారు?

1) కార్సినోమా 2) సార్కోమా 3) లుకేమియా 4) లింఫోమా

96. ఫైలేరియాసిస్ వ్యాధికి కారణమైన జీవి మానవునిలో రోజుకు ఎన్ని డింభకాలకు జన్మనిస్తుంది?

1) 2,00,000 2) 50,000 3) 20,000 4) 60,000

97. దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని భావించినవారు?

1) సర్ రోనాల్డ్ రాస్ 2) చార్లెస్ లానెరాన్ 3) పాట్రిక్ మాన్‌సన్ 4) లూయిస్ పాశ్చర్

98. ఈగల్లో ఫలదీకరణ సమయం వరకు శుక్ర కణాలు నిల్వ ఉండే ప్రాంతం?
1) శుక్రాశయాలు 2) శుక్ర గ్రాహికలు 3) అండశాబిక 4) జనన కోశం

99. వానపాములో శుక్ర మాతృకణాలు, శుక్రకణాలుగా పరిణితి చెందే భాగం?
1) శుక్రాశయాలు 2) శుక్ర గ్రాహికలు 3) ముష్కం 4) గుడ్ల కోశం

100. ఆవు జీర్ణక్రియ ఫలితంగా ఏర్పడే వాయువులు?
1) హైడ్రోజన్ 2) మీథేన్ 3) కార్బన్‌డైఆక్సైడ్ 4) పైవన్నీ

101. ఎంజైమ్ చైతన్యవంతంగా ఉండటానికి కావల్సిన పరిస్థితి?
1) సరైన పీహెచ్ 2) సరైన ఉష్ణోగ్రత 3) అధస్త్యర పరిమాణం 4) పైవన్నీ

102. కొవ్వుల్లో కరిగే విటమిన్ల సమూహం?
1) రెటినాల్, రైబోఫ్లేవిన్, కాల్సిఫెరాల్ 2) రెటినాల్, కాల్సిఫెరాల్, టోకోఫెరాల్
3) కాల్సిఫెరాల్, నియాసిన్, థయామిన్ 4) రైబోఫ్లేవిన్, థయామిన్, బయోటిన్

103. వ్యక్తికి రక్తప్రవేశనం దేని ద్వారా చేస్తారు?
1) పెద్ద ధమని 2) పెద్ద సిర 3) పుపుస ధమని 4) పుపుస సిర

104. శరీర భాగాలకు మిశ్రమ రక్తం సరఫరా అయ్యే జీవి?
1) చేప 2) పావురం 3) కప్ప 4) పైవన్నీ

105. 100 పారామీషియాలు సంయుగ్మాల్లో పాల్గొంటే ఏర్పడే పిల్ల పారామీషియాల సంఖ్య?
1) 100 2) 200 3) 800 4) 400

106. ఒక విద్యార్థి పుస్తకాన్ని అతి దగ్గరగా ఉంచి చదువుతున్నాడు. అతడికి ఉన్న దృష్టి లోపం?
1) హ్రస్వదృష్టి 2) దీర్ఘదృష్టి 3) రేచీకటి 4) శుక్ల పటలం

107. కంటిలోని అంధ చుక్క ప్రాంతంలో ఉండని కణాలు?
1) దండాలు 2) కోన్‌లు 3) దండాలు, కోన్‌లు 4) కోన్‌లు మాత్రమే

108. కర్ణభేరికి రెండు వైపులా పీడనం సమానంగా ఉండటానికి తోడ్పడేది?
1) కర్ణాస్థులు 2) యూస్టాషియాన్ నాళం 3) పేటిక 4) అర్ధవర్తుల కోల్వాలు

109. శీతల గ్రాహకాలు ఏ ఉష్ణోగ్రతల్లోని మార్పులను గ్రహిస్తాయి?
1) 10°C - 35°C 2) 10°C - 30°C 3) 10°C - 25°C 4) 15°C - 35°C

110. వ్యక్తికి పాము కాటు వేసిన ప్రాంతం నుంచి రక్తం, సీరం కారుతున్నాయి. ఐతే కాటు వేసిన పాము?

1) విష సర్పం 2) విషరహిత సర్పం 3) సముద్ర సర్పం 4) ఏదైనా కావొచ్చు

111. కసీతా అనే పరాన్నజీవి వల్ల విస్తరించే వైరస్ వ్యాధి?

1) ట్రిస్టెజ 2) మొసాయిక్ 3) ఎల్లోకార్కివీన్ 4) వేరువిల్ట్

112. జీవశాస్త్రీయ నియంత్రణా పద్ధతిలో గొంగళి పురుగులను అదుపులో పెట్టడానికి వినియోగించే పరాన్న జీవి?

1) వాక్స్‌మాత్ 2) టాకినిడ్ ఈగ 3) యూజీ ఈగ 4) కసీలూ

113. ప్రపంచంలో ఎక్కువ జనాభా ఆహారంగా వినియోగించే మొక్కలు?

1) గడ్డిజాతి 2) పప్పు జాతి 3) నూనెగింజ 4) నారలు

114. కంటి పరీక్షల్లో వినియోగించే ఆట్రోవిన్‌ను ఏ మొక్క నుంచి సేకరిస్తారు?

1) థార్న్ ఆపిల్ 2) పాయిసన్ నట్ 3) పాక్స్‌గ్లవ్ 4) డెడ్లీ నైట్‌షేడ్

115. సంకరజాతి మొక్క తన జనక మొక్కల కంటే ఎక్కువ శ్రేష్టతను కలిగి ఉండటాన్ని ఏమని పిలుస్తారు?

1) కెటాలిసిస్ 2) ఆటోఫాగి 3) హెటిరోసిస్ 4) హైగ్రోసిస్

116. మానవుడు ఏ వ్యాధికి జీవితకాల అసంక్రామ్యతను కలిగి ఉంటాడు?

1) ఎయిడ్స్ 2) తట్టు 3) జలుబు 4) టైఫాయిడ్

117. పిల్లల్లో కడుపునొప్పితో పాటు విరేచనం సక్రమంగా జరగక పోవడానికి కారణమైన క్రిమి?

1) ఎంటమీబా హిస్టాలిటికా 2) ఆస్కారిస్ లూంబ్రికాయిడిస్

3) ఉకరేరియా బాన్క్రోఫ్టి 4) ప్లాస్మోడియం వైవాక్స్

118. క్యాన్సర్ చికిత్సకు వాడే ఔషధం?

1) టాక్సాల్ 2) డిజిటాలిన్ 3) బ్రూసిన్ 4) ఏదీ కాదు

119. వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని భారత ప్రభుత్వం ఎప్పుడు ప్రవేశపెట్టింది?

1) 1970 2) 1972 3) 1974 4) 1976

120. సముద్రంలోని బెంథిక్ మండలంలో జీవించే జీవుల లక్షణం?

1) బల్లపరుపు శరీరం కలిగి ఉంటాయి 2) బలహీన అస్థిపంజరాన్ని కలిగి ఉంటాయి

3) కాంతి ప్రసారక అంగాలను కలిగి ఉంటాయి 4) పైవన్నీ

121.శరీరం నుంచి నీరు బయటికి పోకుండా ఉప్పునీటి జీవులు వాటి కణాల్లో ఏ పదార్థాన్ని నిల్వ చేసుకుంటాయి?

1) అమ్మోనియా 2) యూరికామ్లం 3) యూరియా 4) నత్రికామ్లం

122. ఒక ఆవరణ వ్యవస్థలో ప్రాథమిక, ద్వితీయ వినియోగదారుగా ఉండేది?

1) కుందేలు 2) సింహం 3) పులి 4) మానవుడు

123. మన దేశంలో మొదటి జన్యు బ్యాంక్ ఎక్కడ స్థాపించారు?

1) లడక్ 2) లక్నో 3) బెంగళూరు 4) గోవా

124. పునఃసంయోజక డీఎన్ఏ సాంకేతిక శాస్త్ర అభివృద్ధికి కారణమైన ఎంజైమ్‌లు?

1) రెస్ట్రిక్షన్ ఎంజైమ్‌లు 2) ఆల్ఫా అమైలేజ్‌లు 3) ప్రోటీయేజ్‌లు 4) పైవన్నీ

125. కణజాల వర్ధనానికి వాడే యానకాన్ని ద్రవ స్థితి నుంచి ఘన స్థితికి మార్చే పదార్థం?

1) అయోడిన్ 2) అగార్ అగార్ 3) ప్రోటీన్లు 4) ఆక్సిన్‌లు

126. ఆధార జీవక్రియారేటు ఎక్కువగా ఉండే పరిస్థితి?

1) పరిసర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు 2) ఉపవాసం ఉన్నప్పుడు
3) రక్తంలో థైరాక్సిన్ తక్కువగా ఉన్నప్పుడు 4) రక్తంలో థైరాక్సిన్ ఎక్కువగా ఉన్నప్పుడు

127.ఇంటిలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని నష్టపరిచే శిలీంద్రానికి ఉదాహరణ?

1) ఆల్టర్‌నేరియా 2) క్లాడోస్పోరియం 3) ఆస్పర్జిల్లస్ 4) ప్యూసేరియం

128. కొబ్బరిలో తినే భాగం?

1) విత్తనం 2) అంకురచ్ఛదం 3) బాహ్య ఫల కవచం 4) అంతర ఫల కవచం

129. విజ్ఞాన్ ఒక సిద్ధాంతాన్ని చాలా విస్తారంగా పరీక్షించి సప్రమాణతను నెలకొల్పాడు.ఆ సిద్ధాంతాన్ని ఏ విధంగా పిలుస్తారు?

1) సూత్రం 2) నియమం 3) భావన 4) ప్రాగుక్తీకరణ

130. ప్రశాంత్ అనే జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రయోగాలు చేయించటం ద్వారా విద్యా ర్థుల్లో నిజాయితీ, నిష్పాక్షికత అనే లక్షణాలు అభివృద్ధి చేశాడు. వారిలో ఆయన పెంపొం దించిన విలువ?

1) బౌద్ధిక 2) క్రమశిక్షణ 3) నైతిక 4) సాంస్కృతిక

131. పరాగరేణువులు, స్పోరులు గాలి ద్వారా వ్యాప్తి చెందడాన్ని పరిమళ అధ్యయనం చేసింది. ఈ విషయం కిందివాటిలో దేనికి సంబంధించింది?

1) ఎక్సోబయాలజీ 2) యూజెనిక్స్ 3) ఎంటమాలజీ 4) ఏరోబయాలజీ

132. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కాంతి తరంగాల భౌతిక శాస్త్రజ్ఞానాన్ని కిరణ జన్య సంయోగ క్రియ పాఠాన్ని బోధించే టపుడు వినియో గించుకొన్నాడు. ఈ ప్రక్రియ దేనికి సంబంధించింది?

1) సహకార బోధన 2) సమ్మిళిత కృత్యం 3) సహసంబంధం 4) బృంద అభ్యసన

133. ప్రయోగాత్మక విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి కృషిచేసిన శాస్త్రవేత్త?

1) ప్లేటో 2) రోగర్ బేకన్ 3) అషర్ 4) లెవోయిజె

134.దేవుడు, ప్రపంచాన్ని వేర్వేరుగా చూస్తూ.. ప్రపంచాన్ని దేవుడు సృష్టించిన విషయంగా భావించినవారు?

1) హిబ్రూలు 2) గ్రీకులు 3) బాబిలోనియన్లు 4) ఈజిప్టియన్లు

135. కల్పన తన పరిశోధనకు ముందు కిరణ జన్యసంయోగక్రియకు పత్రహరితానికి సంబంధం లేదు అనే ప్రాకల్పనను ప్రతిపాదించుకుంది. ఏ రకమైన ప్రాకల్పన?

1) ప్రశ్నా 2) ప్రకటనాత్మక 3) శూన్య 4) ప్రాగుక్తీకరణ

136. మన ఆరోగ్యం అనే పాఠ్యాంశం విన్న తర్వాత లాస్య ఆరోగ్యవంతుడికి అనారోగ్యవంతుడికి మధ్య తేడాలను గుర్తించింది. లావణ్య నిజజీవితంలో ఆరోగ్య సూత్రాలను పాటించింది. వారిలో నెరవేరిన లక్ష్యాలు?

1) లాస్యలో జ్ఞానం, లావణ్యలో అవగాహన 2)లాస్యలో అవగాహన, లావణ్యలో వినియోగం

3) లాస్యలో వినియోగం,లావణ్యలో జ్ఞానం 4) లాస్యలో అభిరుచి, లావణ్యలో ప్రశంసనీయత

137. నవీన్ జీవశాస్త్ర బోధనకు ముందు లక్ష్యాన్ని ఏర్పరచుకున్నాడు. అది తరగతి గదిలో సాధించే విధంగా లేదు. దానికి లేని లక్షణం?

1) అనుగుణ్యత 2) ఆచరణ యోగ్యత 3) సమకాలీనత 4) ఉపయోగత్వం

138. కింది జ్ఞానాత్మక, భావావేశ, మానసిక చలనాత్మక రంగాల సోపానాల్లో సరైన క్రమం?

ఎ) అవగాహన, జ్ఞానం, సంశ్లేషణ, విశ్లే షణ, మూల్యాంకనం, వినియోగం

బి) గ్రహించటం. ప్రతిస్పందించటం, విలువ కట్టటం, వ్యవస్థీకరణ, శీల స్థాపన

సి) అనుకరణ, హస్తలాఘవం, సుని శిత్వం, సమన్వయం, సహజీకరణ

డి) జ్ఞానం, గ్రహించటం, సునిశిత్వం, వినియోగం, మూల్యాంకనం

1) ఎ, డి 2) బి, డి 3) బి, సి 4) సి,డి

139. లక్ష్యం కలిగి ఉండకూడని లక్షణాలు?

ఎ) ఉపయోగత్వం బి) సమకాలీనత సి) పాఠశాల పరిధి దాటి డి) దీర్ఘకాలికం

1) ఎ, సి 2) బి, డి 3) ఎ, బి 4) సి,డి

140. ప్రయోగ పరికరాలను సరైన రీతిలో భద్రపరచ కలిగినప్పుడు నెరవేరిన లక్ష్యం?

1) వినియోగం 2) అభిరుచి 3) ప్రశంసనీయత 4) నైపుణ్యం

141. ప్రయోగ పద్ధతిలో ఉపాధ్యాయుడు విద్యార్థికి బోధించినప్పుడు జరిగేది?

1) ఉపాధ్యాయుడు మాత్రమే ప్రయోగాలు చేస్తూ బోధిస్తాడు
2) విద్యార్థికి లక్ష్యం చెప్పకుండా ఫలితాన్ని ముందుగా తెలపకుండా ప్రయోగం చేయిస్తాడు
3) విద్యార్థికి లక్ష్యం చెప్పి ప్రయోగ విధానాన్ని వివరించి ప్రయోగం చేయిస్తాడు
4) విద్యార్థులకు ప్రయోగ అవకాశం ఉండదు

142. విద్యార్థులు సహజ వాతావరణంలో నేర్చుకోవాలి అనుకునే ఉపాధ్యాయుడు ఎంపిక చేసుకునే బోధనా పద్ధతి?

1) అన్వేషణ 2) ప్రాజెక్టు 3) ప్రదర్శనా 4) ప్రయోగ

143. ప్రమాదకరమైన ప్రయోగాలకు సంబంధించిన పాఠ్యాంశం బోధించటానికి ఉపాధ్యాయునికి మిక్కిలి అనుకూలమైన బోధనా పద్ధతి?

1) ఉపన్యాస ప్రదర్శనా 2) ప్రయోగ 3) అన్వేషణ 4) ప్రాజెక్టు

144. ప్రత్యేక సత్యాల నుంచి సాధారణ సత్యాలను రూపొందించటం ఏ అంశానికి చెందింది?

1) నిగమనం 2) ఆగమనం 3) అన్వేషణ 4) ప్రాకల్పన

145. 6వ తరగతి విద్యార్థులు ఛేదనం చేయలేరు. వారిలో శాస్త్రీయ వైఖరి పెంపొందిం చాలనుకునే ఉపాధ్యాయుడు కప్ప శ్వాస వ్యవస్థ పాఠ్యాంశం బోధించటానికి ఎంచుకునే పద్ధతి

1) ఉపన్యాస 2) ఉపన్యాస ప్రదర్శనా 3) అన్వేషణ 4) ప్రాజెక్టు

146. వార్షిక పథకం వల్ల కలిగే ప్రయోజనం?

1) సెలవులను ఉపయోగించుకోవచ్చు
2) రుతువులను అనుసరించి సహజ వనరులను బోధనలో వినియోగించు కోవచ్చు
3) పాఠశాలలోని అందరు ఉపాద్యాయులు పరస్పర సహకారం కలిగి ఉండొచ్చు
4) విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయి

147. శ్రీకర్ యూనిట్ పథక రచన చేసాడు. అది సరైందైతే మూల్యాంకన పద్ధతులను ఏ సోపానాల్లో ఎక్కడ చేర్చి ఉంటాడు?

1) అభివృద్ధిపరిచే సోపానం
2) ప్రారంభ సోపానం
3) ఉపసంహారక సోపానం
4) సంగ్రహ పరచటం

148. పాఠ్యపథక నిర్మాణంలో సమ్మిళిత కృత్యాలు అంటే?

1) ఉన్ముకీకరణ శీర్షికా ప్రకటన  2) సాధారణీకరణ, నియోజనం
3) బోధన విషయాన్ని హాజరు పరచటం  4) పైవన్నీ

149. ఉపాధ్యాయుడు విషయాన్ని హాజరు పరచటం అనే ప్రక్రియకు ప్రాధాన్యం ఇచ్చిన విధానం?

1) బూమ్స్  2) ఆర్‌సీఈఎం  3) హెర్బేర్షియన్  4) పైవేవీ కావు

150. పని ప్రదేశంలో అందరి మెప్పుపొందేలా నిర్దారిత ఫలితాల సాధనకు ప్రత్యేక రీతిలో ఉపాధ్యాయుని సామర్థ్యాన్నే ఫలవంతమైన బోధన అని తెలిపినవారు?

1) మన్  2) కేవిస్నిక్  3) బిడిల్  4) ప్రెస్టన్

151.యునెస్కో ప్లానింగ్ కమిషన్ సూచనల మేరకు శాస్త్రీయ విద్యాప్యానెల్ రూపొందించిన ప్రయోగశాల?

1) ఉపన్యాస  2) ఉపన్యాస గది  3) సర్వప్రయోజన  4) సంచార

152. ప్రయోగశాలలో చేయకూడని పని?

1) విద్యార్థులకంటే ముందు ఉపా ధ్యాయుడు ప్రవేశించటం
2) ప్రయోగశాల వదిలి వెళ్లేటప్పుడు గ్యాస్, నీటిసరఫరా నిలిపివేయటం
3) రసాయన పదార్థాలను పొదుపుగా వాడటం
4) పాదరక్షలు లేకుండా ప్రయోగశాలలో ప్రవేశించడం

153. ప్రయోగం చేసేటపుడు ఒక క్షారద్రవం నవీన్ కంటిలో పడింది. పక్కనే ఉన్న సైన్స్ టీచర్ కంటిని నీటితో శుభ్రం చేశాక ఏ ద్రావణంతో కడుగుతాడు?

1) బోరిక్ ఆమ్లం 1%  2) గాడ సల్ఫ్యూరిక్ ఆమ్లం
3) సిల్వర్ నైట్రేట్ 50%  4) సోడియం బై కార్బొనేట్

154.భవిష్యత్‌లో సమర్థవంతమైన జీవనానికి తగిన వృత్తిని ఎంచుకోవడానికి కావల్సిన పునాది పాఠ్యప్రణాళికలో ఇమిడి ఉండాలని తెలియజేసే నిర్మాణ సూత్రం?

1) సృజనాత్మక  2) సమాజ కేంద్రీకృత  3) సమైక్యతా  4) దూరదృష్టి

155. అమెరికాలో ప్రవేశపెట్టిన కోఫ్స్ ఆధారంగా అభివృద్ధి చెందిన పద్ధతి?

1) ఏకకేంద్రక  2) శీర్షికా  3) ప్రక్రియ  4) భావనా

156. ఉపాధ్యాయుని ఆత్మాశ్రయత భావనకు ఎక్కువ ప్రాధాన్యం ఉండటం వల్ల విద్యార్థికి నిర్వహించే ఏ పరీక్షల్లో సరైన మూల్యాం కనం జరగకపోవచ్చు?

1) లక్ష్యాత్మక పరీక్ష  2) అభిరుచి శోధక
3) వ్యాసరూప పరీక్ష  4) సహజ సామర్థ్య పరీక్ష

157. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నిర్వహించే ఏ పరీక్షలకు విశ్వసనీయత అధికంగా ఉంటుంది?
1) వ్యాసరూప 2) లక్ష్యాత్మక 3) ప్రశ్నావళి 4) పరిపృచ్ఛ

158. ఒక విద్యార్థి నాయకత్వ లక్షణాలను తెలుసుకోవడానికి ఉపకరించే సాధనం?
1) అభిరుచి శోధిక 2) చెక్ లిస్ట్ 3) జీవిత సంఘటన పత్రావళి 4) అంచనా మాపని

159. ఎవరైతే బోధిస్తారో వారే పరీక్షించాలి అని సూచించినవారు?
1) తారాదేవి రిపోర్ట్ 2) యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్
3) కొఠారి కమిషన్ 4) మొదలియార్ కమిషన్

160. వీటిలో ఉత్తమ నికషకు ఉండాల్సిన లక్షణం కాదు?
1) సప్రమాణత 2) లక్ష్యాత్మక 3) ఆత్మాశ్రయత 4) ఆచరణాత్మకత

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 41) 1 | 42) 3 | 43) 2 | 44) 2 | 45) 4 | 46) 1 | 47) 2 | 48) 3 |
| 49) 3 | 50) 4 | 51) 1 | 52) 2 | 53) 3 | 54) 2 | 55) 1 | 56) 4 |
| 57) 4 | 58) 2 | 59) 2 | 60) 3 | 61) 2 | 62) 1 | 63) 3 | 64) 4 |
| 65) 1 | 66) 2 | 67) 3 | 68) 4 | 69) 2 | 70) 3 | 71) 3 | 72) 1 |
| 73) 2 | 74) 4 | 75) 2 | 76) 4 | 77) 3 | 78) 2 | 79) 1 | 80) 3 |
| 81) 2 | 82) 3 | 83) 4 | 84) 3 | 85) 3 | 86) 3 | 87) 4 | 88) 1 |
| 89) 4 | 90) 1 | 91) 3 | 92) 1 | 93) 3 | 94) 4 | 95) 1 | 96) 2 |
| 97) 3 | 98) 2 | 99) 1 | 100) 4 | 101) 4 | 102) 2 | 103) 2 | 104) 3 |
| 105) 4 | 106) 1 | 107) 3 | 108) 2 | 109) 1 | 110) 1 | 111) 3 | 112) 2 |
| 113) 1 | 114) 4 | 115) 3 | 116) 2 | 117) 2 | 118) 1 | 119) 2 | 120) 4 |
| 121) 3 | 122) 4 | 123) 1 | 124) 1 | 125) 2 | 126) 4 | 127) 3 | 128) 2 |
| 129) 2 | 130) 3 | 131) 4 | 132) 3 | 133) 2 | 134) 1 | 135) 3 | 136) 2 |
| 137) 2 | 138) 3 | 139) 4 | 140) 4 | 141) 3 | 142) 2 | 143) 1 | 144) 2 |
| 145) 2 | 146) 2 | 147) 3 | 148) 2 | 149) 3 | 150) 3 | 151) 1 | 152) 4 |
| 153) 1 | 154) 4 | 155) 4 | 156) 3 | 157) 2 | 158) 4 | 159) 2 | 160) 3 |

SAKSHI